ప్రజాశక్తి

ఆదివారం 5 జనవరి 2025

5 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

డప్పు కళాకారుడు దారుణ హత్య

ప్రజాశక్తి-నెల్లూరు: స్థానిక సంతపేట ప్రాంతంలో సిపిఎం సానుభూతి పరుడు, డప్పు కళాకారుడు రసూల్‌ను (56) గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం అర్ధరాత్రి సమయం దాటిన తరువాత దారుణంగా హత్యగావించారు. స్థానికుల సమాచారం మేరకు. సంతపేట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని రసూల్ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిజిహెచ్‌కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సమాచారం తెలిసిన సిపిఎం జిల్లా నాయకత్వం రసూల్ మృత దేహానికి సిపిఎం జెండాను కప్పి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.నాగేశ్వరరావు, బి.పి.నరసింహ, ఆవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, చాన్‌బాషా, సిపిఎం సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, శేషయ్య, విజయ్ కుమార్, బాబు, జి.బుజ్జయ్య పాల్గొన్నారు.

భౌతికకాయాన్ని సందర్శించిన నాయకులు

ఎస్‌సి ఉపకులాల పూర్తి సమాచారం అందజేయాలి

మాట్లాడుతున్న ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా

ప్రజాశక్తి-నెల్లూరు: ఎస్ సి ఉప కులాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందించాలని ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఏకసభ్య కమిషన్ చైర్మన్ జిల్లా స్థాయి అధికారులతో సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ ఉపకులాల వారీగా విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయంగా ఎస్‌సి ల స్థితిగతులను అందజేయాలని కోరారు. షెడ్యూల్ కులాల రిజర్వేషన్ ఫలాలు ఉప కులాల వారీగా ఏ విధంగా అందుతున్నాయో సమగ్ర సమాచారం అందించడమే ఈ కమిషన్ ప్రధాన ఉద్దేశమని, కమిషన్ జిల్లాలో పర్యటించి సమగ్ర వివరాలతో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. తొలుత ఏకసభ్య కమిషన్ చైర్మన్ కు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ఆత్మీయ స్వాగతం పలికిన అనంతరం జిల్లాలోని షెడ్యూల్ కులాల సమగ్ర వివరాలతో కూడిన నివేదికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషన్ వారికి వివరించారు. ఈ సందర్భంగా కమిషన్ ఉద్దేశాలను చైర్మన్ వివరిస్తూ రిజర్వేషన్ ప్రయోజ నాలు అందరికీ సమానంగా పంపిణీ చేయ డానికి రాష్ట్రాలు షెడ్యూల్ కులాలను ఉప వర్గీకరించ వచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ను నియమించిం దన్నారు. ఇందులో సాంఘిక, ఆర్థిక, విద్యా పరంగానే కాకుండా రాజకీయంగా కూడా షెడ్యూల్ కులాల స్థితిగతులను పరిశీలన చేస్తుందన్నారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాల షెడ్యూల్ కులాల లబ్ధిదారులలో ఉపవర్గాలను కూడా పరిశీలించవలసి ఉంటుం దన్నారు. రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్ కులాలలో 59 ఉప కులాల వారున్నారని, ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 45 కు పైగా ఉప కులాల వారున్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లా సరిహద్దుగా తమిళనాడు రాష్ట్రం ఉండడంతో, ఆ ప్రాంతం నుండి అరవ మాలల పేరుతో కొందరు మన రాష్ట్రంలో స్థిరపడి పోయా రన్నారు. సామాజిక, ఆర్థిక ప్రొఫైల్ ఆధారంగా ఉపకులాల వర్గీకరణను పరిశీలిస్తా మన్నారు. అదేవిధంగా స్వయం సహాయక గ్రూపులు, ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల షెడ్యూల్ కులాల లబ్ధిదారుల్లో ఉప కులాల వివరాలను సమర్పించాలని చెప్పారు. వివరాలను కూడా సమర్పిం చాలన్నారు. అదేవిధంగా రాజకీయ పరంగా ఉమ్మడి జిల్లాలోని జడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులు, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు తదితర పదవుల్లోని షెడ్యూల్ కులాల ఉప కులాల వివరాలను సమర్పించాలన్నారు. జిల్లా సీఈవో, డిఆర్‌డిఎ లను ఆదేశించారు. అదేవిధంగా వివిధ వర్గాలు వారి వినతులను పరిశీలించి సమగ్ర నివేదిక ప్రభు త్వానికి అందజేయడం జరుగు తుం దన్నారు. కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ కమిషన్ వారు కోరిన విధంగా వివిధ శాఖల్లోని షెడ్యూల్ కులాల ఉప కులాల వివరాలు, అలాగే వివిధ పథకాల లబ్ధిదారుల్లోని షెడ్యూల్ కులాల ఉప కులాల వివరాలతో కూడిన సమగ్ర నివేదిక అందజేయ వలసిందిగా జిల్లా అధికారులకు సూచించారు. తొలుత ఆర్ అండ్ బి అతిథి గృహంలో కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ను జిల్లా కలెక్టర్ ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఎస్పీ సౌజన్య, డిఆర్‌ఒ ఉదయ్ భాస్కర్, కమిషన్ జిల్లా పర్యటన లైజనింగ్ అధికారి, ఏపిఎం ఐపి పిడి శ్రీనివాసులు, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి లతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆనంద్

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్‌పి కృష్ణకాంత్

ప్రజాశక్తి డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు: ప్రజాశక్తి దినపత్రిక నూతన సంవత్సరం 2025 డైరీ, క్యాలెండర్‌ను జిల్లా అధికారులు ఆవిష్క రించారు. శనివారం కలెక్టర్ ఓ ఆనంద్ డైరిని ఆవిష్కరించారు. అదే విధంగా క్యాలెం డర్‌ను ఎస్‌పి జి.కృష్ణకాంత్‌లు ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాశక్తి పాఠకులకు ముం దుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసమస్యలపై స్పందిస్తూ నిస్పక్షపాతంగా వార్తకథనాలను ప్రచురిస్తూ పత్రికా రంగంలోనే 'ప్రజాశక్తి' మంచి గుర్తింపు పొందిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కాకుండా ఉద్యోగ, కార్మిక, కర్షక, వ్యవసాయ ఇలా ప్రతి ఒక్క రంగంలో సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం చూపిస్తు దన్నారు. కార్యక్రమంలో ప్రజాశక్తి దినపత్రిక మేనేజర్ కోటేశ్వరరావు, డెస్క్ ఇన్‌చార్జ్ యు.వి. రమణయ్య,స్టాఫర్ బాలకృష్ణ, సీనియర్ రిపోర్టర్ భువనేశ్వర్, సబ్ ఎడిటర్ వెంకటేశ్వర్లు, యాడ్స్ విభాగం సిబ్బంది మహేష్ పాల్గొన్నారు.

నేత్రదానం

ప్రజాశక్తి-కందుకూరు: సత్యసాయి సేవా సమితి సభ్యులు, విశ్రాంత పోస్ట్ మాస్టర్ నాగసూరి శ్రీమన్నారాయణ సతీమణి నాగసూరి పద్మావతి శుక్రవారం రాత్రి మరణిం చారు. ఆమె మరణా నంతరం నలుగురికి చూపు నివ్వాలనే సదుద్దేశంతో కుటుంబ సేవకులు చన్నా రామాంజనేయులు కోరిక మేరకు నాగసూరి పద్మావతి నేత్రదానానికి వారి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. నాగసూరి పద్మావతి జీవించి ఉన్న సమయంలో శ్రీ సత్య సాయి బాబా సేవా సమితి ద్వారా అనేక భక్తి సేవా కార్యక్రమాల్లో నిరంతరం పాల్గొనేవారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వ్య.కా.సం. జిల్లా సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సదస్సు జయప్రదం చేయాలని సిపిఎం నరసారెడ్డి శాఖ కార్యదర్శి మారుబోయిన రాజా పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని నరుకూరు సెంటర్లోని వాణి మహల్ లో సిపిఐ (ఎం)27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా మహాసభల ఆహ్వాన సంఘం ఆ ధ్వర్యంలో వ్యవసాయ కార్మికుల సమస్యలపై ఈనెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు భూమిపుత్రిక-వ్యవసాయ కార్మికుల స్థితిగతులు అనే అంశంపై జి ల్లా స్థాయి సదస్సు జరుగుతుందన్నారు. ఈ సందర్భం గా 27వ రాష్ట్ర మహాసభల లోగో ఆవిష్కరిస్తారు. ఈ సదస్సుకి ముఖ్య అతిథులుగా వ్యవసాయ కా ర్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ హాజరవుతున్నారని చెప్పారు. అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆరటి గోపి, ఎస్. శివ, వెంకట శేషయ్య, దయాకర్ రవి, బిట్రగుంట మార్టిన్ వ్యాపారస్తులు జయ మ్మ, తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

లోగోను ఆవిష్కరిస్తున్న నాయకులు

నైపుణ్యాభివృద్ధితో ఆర్థికంగా ఎదగాలి

ప్రజాశక్తి-నెల్లూరు: సేవారంగంలో నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుని ఉపాధి అవకాశాలను పెంచుకుంటూ ఆర్థికంగా ఎదగాలని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్ ఔత్సాహిక వృత్తిదారు లకు సూచించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా "సర్వీస్ ప్రొవైడర్స్ నమోదు కార్యక్రమం ఫేజ్ – 1" ను శనివారం కార్యాలయ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నిర్వహించారు. వర్తిదారుల రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమంలో అదనపు కమిషనర్ నందన్ పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్రంగి సేవలు, ప్లంబింగ్ సేవలు, కార్పెంటర్ సేవలు, గృహోపకరణాల రిపేరింగ్ సేవలు, బ్యూటీషి యన్ వర్తిదారులు తమ పేర్లను నమోదు చేసుకో వాలని అదనపు కమిషనర్ సూచిం చారు. మెప్మా ద్వారా వృత్తి దారుల జీవన ఉపాధిని మెరుగుపరచి వారి ఆర్థిక స్థితి మెర్ధిదేందుకు ధ్యేయంగా అర్జీలు పనిచే యాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధమ్మ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం బర్తంగా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమం నమోదు కార్యక్ర మాన్ని ఈనెల 7 వ తేదీ వరకు కార్పొరేషన్ కార్యాల యంలో నిర్వహించ నున్నా మని, ఔత్సాహిక వర్తిదారులు తమ పేర్లను నమోదు చేసుకో వాలని అదనపు కమిషనర్ సూచిం చారు. మెప్మా ద్వారా వృత్తి దారుల జీవన ఉపాధిని మెరుగుపరచి ఒది ంచిన యాప్ ద్వారా వివరాలను అందించ నున్నా మని తెలిపారు. వర్తులలో ఉన్నవారికి మెప్మా ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణతో పాటు హౌస్ ట్రయాంగిల్ యాప్ నిర్వహణ నేర్పించి ఉపాధి అవకాశాలు పెరిగేలా ప్రణాళికా అంకయ్య, కౌంతయ్య, సి.ఎం.ఎం లు కవిత, జరీనా, సిఒ లు, ఆర్‌పి లు, సిబ్బంది పాల్గొన్నారు. టి.పి.ఆర్.ఓ. బాలకృష్ణ, టి.ఈ. లు

మాట్లాడుతున్న అధికారి

హామీలను విస్మరించిన ప్రభుత్వం

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేము అధికారంలోకి వస్తే ప్రతి బిడ్డకు రూ.15వేలు తల్లివందనం పేరుతో ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చే ఏనిమిది నెలల గడుస్తున్నా హామీని గాలికి వదిలేశారని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకత్వం పేర్కొంది. శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నగరంలోని విఆర్‌సి సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదుట అర్ధనగ్న ప్రదర్శన, చేతిలో పువ్వులు పెట్టుకుని వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో ముందు ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యావ్యవస్థను సర్వనాశనం చేస్తా ఉందని, తాము అధికారంలోకి వస్తే ప్రతి విద్యార్థికి రూ. 15 వేలు తల్లి వందనం పేరుతో అందజేస్తామని హామీలు చేసిన టిడిపి ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేయలేదన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఇబ్బందులు గుర్తించి తల్లికి వందనం ప్రతి బిడ్డకు రూ. 15 వేలు ఈ విద్యా సంవత్సరం నుంచే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కిషోర్ నగర అధ్యక్ష కార్యదర్శులు శివమ్ వర్మ, హనీష్ నాయకులు అబ్బుల్,జీవన్, సుధీర్,సోహెల్,శరన్,మౌళి, సాయి,తదితరులు పాల్గొన్నారు.

నిరసనలు చేస్తున్న దృశ్యం

అంధుల జీవితాల్లో వెలుగు లూయిస్ బ్రెయిలీ

ప్రజాశక్తి-నెల్లూరు: బ్రెయిలీ లిపిని కనిపెట్టిన లూయిస్ బ్రెయిలీ జయంతి పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జనవరి 4న 'ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం' జరుపుకుంటారని, అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ స్మరించుకున్నారు. స్థానిక కలెక్టర్ బంగ్లా సమీపంలోని పార్కులో లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి మేయర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బ్రెయిలీ లిపి ఆవిష్కరణ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంధులు మెరుగైన జీవితాన్ని గడుపుతున్నారని, అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. బ్రెయిలీ లిపి పేరుతో ప్రింటింగ్, రైటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేసిన ఫ్రెంచ్ విద్యావేత్త బ్రెయిలీ అని, ఈ లిపిని అంధులు రాయడానికి, చదవడానికి విస్తృతంగా ఉపయోగిస్తారని వివరించారు.

ఇంటూరి సందీప్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు: నియోజకవర్గం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కుమారుడు సందీప్ పుట్టినరోజు సందర్భంగా శనివారం నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు నియోజకవర్గం వ్యాప్తంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కందుకూరు పట్టణంలోని అన్నా క్యాంటీన్ వద్ద పట్టణ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుల, పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి ఇంటూరి సందీప్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లేశ్వరరావు, నార్నె రోశయ్య, జరుగుమల్లి నాగరాజు, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

'బుర్రా' కు ప్రత్యేక ధన్యవాదాలు

ప్రజాశక్తి-కందుకూరు: నియోజకవర్గంలోని పలువురు సీనియర్ నాయకులకు తగిన ప్రాధాన్యత గుర్తింపును కల్పిస్తూ వైసిపి వివిధ హోదాల్లో నియమించింది. నెల్లూరు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా బిల్లా రమణయ్య, జనరల్ సెక్రటరీగా తోకల కొండయ్య, సెక్రటరీ ఆర్గనైజర్లుగా పిచ్చిపాటి తిరుపతిరెడ్డి, పరిటాల వీరాస్వామి, సెక్రటరీ యాక్టివిటీలుగా చీమల వెంకటరావు, పాశం కొండయ్య, జిల్లా అధికార ప్రతినిధిగా ముప్పవరపు కిషోర్ లను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా వీరి నియమకానికి సహకరించిన నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ కు, జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి కి, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

విష ప్రచారాన్ని ఖండించాలి

ప్రజాశక్తి-కందుకూరు: 'వీక్షణం' సంపాదకుడు, మేధావి ఎన్. వేణుగోపాల్‌పై ఆర్ఎస్ఎస్ మతోన్మాద మూకలు సోషల్ మీడియా వేదికగా చేస్తున్న విష ప్రచారాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య ఖండించారు. తమకు నచ్చని పుస్తకాన్ని అమ్ముతున్నారనే పేరుతో కొంతమంది మతోన్మాద శక్తులు వేణుగోపాల్ పై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ చర్యలు భావ ప్రకటనా స్వేచ్ఛ మీద, పరిశోధనల మీద దాడి అని అభివర్ణించారు. ఇలాంటి చర్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వీటిని ఖండించాలని పిలుపునిచ్చారు.

తెలుగు భాష ఖ్యాతిని కాపాడుతాం
ప్రపంచ తెలుగు మహాసభల్లో వేమిరెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : తెలుగు భాష ఖ్యాతిని కాపాడుతామని, హైదరాబాద్‌లో జరుగుతోన్న ప్రపంచ తెలుగు మహాసభల్లో ఉపన్యస్తూ ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రారంభోపన్యాసం చేశారు. తెలుగు భాష విశిష్టతను, సమాఖ్య ఏర్పాటు చేయడంలో ఉన్న ప్రధాన ఉద్దేశాన్ని వివరించారు.

హౌస్ హోల్డ్ డేటాలో
ప్రతి ఒక్క ఉద్యోగి నమోదు కావాలి

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలో నివసించే పౌరులందరూ ఖచ్చితంగా హౌస్ హోల్డ్ డేటా బేస్ లో నమోదై ఉండాలని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని పలు శాఖల ఉన్నతాధికారులు ఇప్పటికే హౌస్ హోల్డ్ డేటాబేస్ లో పేర్లను నమోదు చేసుకోలేదన్న వివరాలు ప్రభుత్వం నుంచి అందాయని తెలిపారు.

అదాని కృష్ణపట్నం పోర్టుకు అవార్డులు
సీఈఓ జగదీష్ పటేల్ అభినందన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : అదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ ఎక్సలెన్స్ అండ్ ఎ క్వాలిటీ అవార్డులను కైవసం చేసుకుంది. వివరాల మేరకు... గ్వాలియర్‌లో జరిగిన 38వ నేషనల్ కన్వెన్షన్ ఆన్ క్వాలిటీ కాన్సెప్ట్ (ఎన్‌సిక్యూసి) 2024 కన్వెన్షన్‌లో ఎ క్సలెన్స్ ఎక్సలెంట్ అవార్డులను గెలుచుకుంది. గ్వాలియర్ లో నిర్వహించిన క్యా ర్యక్రమం లో అదాని కృష్ణపట్నం పో ర్టు పాల్గొనడం జరిగింది. క్వా లిటీ సర్కిల్ ఫోరమ్ ఆఫ్ ఇండియా (క్యూ సిఎఫ్ఐ) ఆ టల్ బిహారీ వాజ్‌పేయి- ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్‌లలో ప్రజలలో పెట్టబడి పెట్టడం, మంచి భవి ష్యత్తును నిర్మించడం అనే థీమ్‌తో వార్షిక ఈవెంట్‌ను గ్రహించారు.

అవార్డులు అందుకుంటున్న దృశ్యం

వన్ మాన్ కమిషన్‌కు అర్జీల వెల్లువ
- 363 అర్జీలు అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు: ఎస్‌సి కులాల ఉప వర్గీకరణకు సంబంధించి విజ్ఞప్తులను స్వీకరించేందుకు నగరానికి విచ్చేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా కు ఎస్‌టి వర్గ ప్రజలు, కుల సంఘాల నాయకులు పెద్దసంఖ్యలో అర్జీలు అందజేశారు. శనివారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఎస్‌సి కులాల ఉప వర్గీకరణ పై కలెక్టర్ ఆనంద్‌తో కలిసి అధికారులతో కమిషన్ చైర్మన్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్‌సి ప్రజలు, సంఘాల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. పలువురు కుల సంఘాల నేతలు తమ అభిప్రాయాలను కమిషన్ చైర్మన్ ఎదుట వ్యక్తం చేశారు. ఎస్‌సి ఉప కులాల వర్గీకరణను అనుకూలంగా, వ్యతిరేకంగా అర్జీలు అందజేశారు. ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకమని, వెనుకబాటుతనానికి అది పరిష్కారం చూపదని కొందరు అర్జీలు అందజేశారు. ఎస్‌సిలు ఐక్యంగా ఉండాలని, కులగణన పక్కాగా చేపట్టాలని పలువురు కోరారు. ప్రయివేటు సంస్థల్లో కూడా ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలని, క్రిమిలేయర్ సమ్మతం కాదని అర్జీలు అందజేశారు. వర్గీకరణ త్వరగా పూర్తి చేయాలని, రెండు కులాలు ఐక్యంగా కలిసి ఉండడం లేదని కుల సంఘాల నాయకులు కమిషన్ కు వినతి పత్రాలు అందజేశారు. సుప్రీంకోర్టు తీర్పును తాము వ్యతిరేకిస్తున్నామని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కి కట్టుబడి ఉండాలని కోరారు. 2021 జనాభా లెక్కలను సమగ్రంగా లెక్కించి కులగణన చేపట్టాలని పలువురు నాయకులు కమిషన్ చైర్మన్ కు వివరించారు. మొత్తం 363 అర్జీలను కమిషన్ చైర్మన్ కు అందజేశారు. దళిత క్రిస్టియన్లను కూడా ఎస్‌సిలుగా ప్రకటించాలని కోరారు. 85 శాతం మంది మాలలు ఉద్యోగులుగా ఉంటే, కేవలం 15 శాతం మాత్రమే మాదిగలు ఉద్యోగులుగా ఉన్నారని, వెంటనే వర్గీకరణ చేపట్టాలని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. గతంలో నియమించిన కమీషన్లు అన్నీ కూడా వర్గీకరణకు అనుకూలంగానే తమ నివేదికలు అందించాయని కూడా చైర్మన్ కు కుల సంఘ నేతలు విన్నవించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఎస్‌పి సౌజన్య, డిఆర్‌ఒ ఉదయ్ భాస్కర్, కమిషన్ జిల్లా పర్యటన లైజనింగ్ అధికారి, ఎపిఎంఐపి పిడి శ్రీనివాసులు, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, ఎస్‌సి కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థినికి బహుమతి ప్రదానం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభను కనబరిచిన పేద విద్యార్థినికి ఖరీదైన బహుమతి అందించి ఓ ఎన్నారై తన దాతృత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే...తోటప ల్లిగూడూరు మండలం కోడూరు పంచాయతీ చెన్నపల్లి పాలెం పాఠశాల విద్యార్థిని బసంగారి లలిత పదవ తర గతిలో ఉత్తమ ప్రతిభను కనుభరిచింది. దాంతో అమెరి కాలో స్థిరపడ్డ కోడూరు గ్రామానికి చెందిన కాపునూరు విజయ మోహన్ రెడ్డి లాలసకు రూ.1,25,000 ఖరీదు గల కంప్యూటర్ ల్యాప్‌టాప్ ను, వారి ఇంటికి వెళ్లి వస తి ని కల్పించి ఆ విద్యార్థినిని ప్రోత్సహించారు.

న్యాయం చేయండి సారూ..

ప్రజాశక్తి-నెల్లూరు: రూరల్ మండలం మన్నవరపాడు గ్రామ నివాసి కూకటి సుజాత తనకు సంబంధించిన భూమిని ఆదే గ్రామానికి చెందిన తులసి తిరుమలేష్ ఆక్రమించేందుకు ప్రయత్ని స్తున్నారని ఆరోపించారు. శనివారం నగరంలోని జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తమ గ్రామంలో ఒక వ్యక్తి తమ భూమి ని ఆక్రమించుకునేందుకు కుట్ర పన్నారని, పోలీసు వాళ్లు తన ఇంటి దగ్గరకు వచ్చి పోలీస్ స్టేషన్ రావాలని రోజు వేధిస్తున్నారని తమ కుటుంబానికి కలెక్టర్,అధికారులు రక్షణ కల్పించాలని కోరారు.

6న ఎడ్యుకేషన్ ఫెయిర్

ప్రజాశక్తి-నెల్లూరు: నగరం లో ఈనెల 6వ తేదీన జట్టి శేషారెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరుగుతుందని గ్లోబల్ ఎడ్యుకేషన్ సమ్మిట్ ఆర్గనైజింగ్ కన్వీనర్ వాసుదేవ రెడ్డి తెలి పారు. శనివారం నగరంలోని జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎడ్యుకేషన్ ఫెయిర్ కు 15 కు పైగా విద్యా సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్టు చెప్పారు. అనంతరం గ్లోబల్ సమ్మిట్ సంబంధించిన వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సమావేశంలో ఆహ్వాన కమిటీ సభ్యుడు నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారెడ్డికి మహీధర్‌రెడ్డి పరామర్శ

ప్రజాశక్తి - లింగసముద్రం: మండల జెసిఎస్ కన్వీనర్ రాళ్లపాడు గ్రామానికి చెందిన పరికూటి కృష్ణారెడ్డిని మాజీ శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి శనివారం పరామర్శించారు. కృష్ణారెడ్డి సతీమణి వరమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మహీధర్ రెడ్డి కృష్ణారెడ్డి స్వగ్రామానికి వెళ్లిపరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మహీధర్ రెడ్డి వెంట వైసిపి నాయకులు పిచ్చిపాటి తిరుపతిరెడ్డి, ఇంటూరి హరిబాబు, అనుమోలు లక్ష్మీనరసింహం, పరిటాల వీరాస్వామి, తదితరులున్నారు.


పరామర్శిస్తున్న మాజీ ఎంఎల్‌ఎ

విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : నెల్లూరు దర్గామిట్టలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనపరిచారు. ఇటీవల ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో జరిగిన ఎపిఐజెఎం -2024 క్రీడ పోటీల్లో వాలీబాల్, ఖోఖోలో , చెస్‌లో, షటిల్ బ్యాడ్మింటన్‌లో సింగిల్ , షటిల్ డబుల్స్‌లో ప్రథమ స్థానాలు సాధించారు. టేబుల్ టెన్నిస్ సింగిల్స్, డబుల్స్‌లో ద్వితీయ స్థానం, గేమ్స్, ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించారు.

కోర్టునే తప్పుదోవ పట్టించారు..

ప్రజాశక్తి-నెల్లూరుప్రతినిధి : వైసిపి నాయకులు మందల వెంకట శేషయ్య యాదవ్ కేసులో పోలీసులు కోర్టునే తప్పుదోవ పట్టించారని, అందుకు పూర్తి ఆధారాలు తనవద్ద ఉన్నాయని మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం వైసిపి జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. వెంకటాచలం పోలీసులు "మోదిన శ్రావణి" ఫిర్యాదు మేరకు, బిఎన్ఎస్ 69, 328(2), 351 (2) సెక్షన్లతో డిసెంబర్ 23వ తేదీ ఎఫ్ఐఆర్ నెంబర్ 263/2024 కేసు వెంకట శేషయ్యపై నమోదు చేశారన్నారు. శ్రావణి 23 డిసెంబర్, 2024 నాడు, తన ఫిర్యాదులో తన భర్త 28 అక్టోబర్, 2022 నాడు చనిపోయాడని, ఆ తర్వాత భర్త ఉద్యోగం తనకు ఇప్పించేందుకు వెంకట శేషయ్య తనను బెదిరించి, ఖాళీ స్టాంపు పేపర్లపై సంతకాలు చేయించుకోవడంతో పాటు, తనను లొంగదీసుకున్నాడని, 2022వ సంవత్సరం డిసెంబర్‌లో సూళ్లూరుపేటలో తనకు ఉద్యోగం రాగా, అక్కడికి వెళ్లినా తనను వేధించాడని ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. పోలీసులు రిమాండ్ రిపోర్టు తీసుకొని శేషయ్యకు వైద్య పరీక్షలు నిర్వహించి,డిసెంబర్ 24వ తేదీ వేకువజామున 2 గంటలకు 4వ అడిషనల్ మెజిస్ట్రేట్ వద్ద హాజరుపరిచారని, ఆయన రిమాండ్ రిపోర్టును తిరస్కరించి, తిప్పి పంపుచా, రిమాండ్ రిపోర్ట్ ప్రకారం బి.ఎన్.ఎస్ 64, 328(2), 351(2) సెక్షన్లు నిందితుడికి వర్తించవని స్పష్టత్వారాలు ఏమీ సమర్పించలేదని పేర్కొన్నారన్నారు. సిఐ సుబ్బారావు వెంకట శేషయ్యను నెల్లూరు రూరల్ స్టేషన్ లో ఉంచి, 24వ తేదీ ఉదయం వెంకటాచలంలోని శ్రావణి అత్త, మామల ఇంటికి తీసుకొని వెళ్ళి, శ్రావణి మామ పెంచలయ్య రెండు 50 రూపాయల విలువ కలిగిన, శ్రావణి సంతకంతో ఉన్న, రెండు ఖాళీ స్టాంప్ పేపర్లు తనకు అందించాడని తప్పుడు స్వాధీన పత్రాలు తయారుచేసి, రెడిస్తా ఇన్స్ పెక్టర్ రవికుమార్ అక్కడికి రాకుండానే, వచ్చినట్టు సంతకం చేసి, మోసపూరితంగా తయారు చేసిన పత్రాలు కోర్టుకు సమర్పించారని ఆధారాలను ఆయన మీడియాకు చూపించారు. శేషయ్యపై ఉద్దేశపూర్వకంగానే కేసు, అరెస్టు చేయడంతో పత్రాలు సృష్టించి జైలుకు పంపారన్నారు. ఈ విషయాలను తాను సమాచార చట్టం ప్రకారం సేకరించానని, ఇందులో తప్పు చేసిన ఎవరినీ వదిలిపెట్టే ప్రశ్నేలేదన్నారు.

పలుచోట్ల మధ్యాహ్న భోజనం ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు కందుకూరు తహశీల్దార్ సయ్యద్ అక్బర్ పాల్గొని మాట్లాడారు. అనంతరం కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు మల్లేశ్వర రావు మాట్లాడారు. కార్యక్రమంలో ఆధ్యాపకులు ఉరగంటి వెంకటేశ్వర్లరావు, తొట్టెంపూడి సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, డిగ్రీ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వెంకటాచలం

టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం నుంచి ప్రారంభించారు. ఈ శుభ సందర్భంగా వెంకటాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టిఎన్ఎస్ఎఫ్ (తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో సిఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం నాయకులు విద్యార్థులకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు నలబొల్లు వెంకట్రావు, టీడీపీ నాయకులు సండి రమేష్, రఘురామయ్య, మునిస్వామి, వేణు, ఆస్థోటి నాగరాజు, రవి, మనోజ్, జీవన్, వెంకటేష్, జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని వి ఆర్ సి ఎం మున్సిపల్ జూనియర్ కళాశాల లలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని ఏపీ ఎక్స్ పోర్ట్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, కమిషనర్ సూర్య తేజ తో కలిసి ప్రారంభించారు. ముందుగా విఆర్ కళాశాలలో పథకాన్ని ప్రారంభించి పిల్లలకు భోజనాన్ని స్వయంగా వడ్డించారు. అనంతరం విఆర్‌సిఎం కళాశాల నందు పథకాన్ని ప్రారంభించి పిల్లలకు వడ్డించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసులు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీ హైఫాకళాశాలల ఇంచార్జ్ రాజేంద్ర, జాఫర్ షరీఫ్, నస్రీసోహెల్, దర్గా హరికృష్ణ, ఏడుకొండలు, త్రిల్ల శ్రీదేవి, ఉస్మాన్, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న ఆర్‌టిసి బస్సు
- ఆటోలోని దంపతులు మృతి

ప్రజాశక్తి-సంగం : ఆర్‌టిసి బస్సు ఆటో ఢీకొన్న ఘటనలో ఆటోలో ఉన్న భార్యభర్తలు మృతి చెందిన ఘటన మండలంలోని వెంగారెడ్డిపాలెం వద్ద జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. వివరాల మేరకు.. సంగం మండలంలోని అనసూయ నగర్ గ్రామానికి వెంకట శేషయ్య, వరలక్ష్మీ అనే భార్యభర్తలు మృతి చెందారు. ఈ ప్రమాదంలో భర్త వెంకట శేషయ్య అక్కడికక్కడే మృతి చెందగా.. భార్యకు తీవ్ర గాయాలవడంతో చికిత్స నిమిత్తం 108లో ఆసుపత్రికి తరలించారు. ఆమె అక్కడే మృతి చెందింది. ఎస్ఐ రాజేష్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వీరికి ముగ్గురు సంతానం ఉన్నారు. తల్లిదండ్రుల మృతితో పిల్లలు అనాథలయ్యారు. దాంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రభుత్వమే పిల్లలను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య నియామకం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆత్మకూరు పట్టణానికి చెందిన ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు, వైసిపి నాయకులు డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్యను వైసిపి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈ మేరకు శనివారం సమాచారం రావడంతో ఆయన ఇంటి వద్ద పార్టీ నాయకులు కార్యకర్తలతో సందడి నెలకొంది. ఆయన జెడ్‌పిటిసి సభ్యులుగా, బిసి సంఘం నాయకులుగా అనుభవం ఉండటంతో వైసిపిలో అన్నివర్గాలను కలుపుకొని పార్టీకి పూర్వ వైభవానికి కృషి చేస్తారని పలువురు కార్యకర్తలు ఆకాంక్షించారు. పలువురు ఆయనకు శాలువాలతో బొకేలతో శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రేరణ తరగతులు అవసరం

ప్రజాశక్తి-ఉదయగిరి : విద్యార్థుల మానసిక వికాసానికి ప్రేరణ తరగతులు అవసరమని ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఎపిఆర్ఎస్ గండిపాలెం పాఠశాలలో ఎంఇఒ అధ్యక్షతన వి.నారాయణ రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు నూటికినూరు శాతం మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడానికి ఈ ప్రేరణ తరగతులు ఉపయోగపడతాయన్నారు. ఈ తరగతులకు 181మంది విద్యార్థులు, విజయ్‌కుమార్, ఎం.వెంకటేశ్వర్లు, పుష్పరాజ్, తదితరులు పాల్గొన్నారు.

రూ.50వేలు విరాళం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మున్సిపల్ పరిధిలో ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి సాంబశివా ఛారిటబుల్ ట్రస్టు అధినేత, నిత్యాన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి తమ ట్రస్టు తరపున శనివారం విరాళం అందజేశారు. 11వ వార్డుకు చెందిన గొల్లపల్లి నారయ్య, 12వ వార్డుకు చెందిన పసుపుల తిరుపతమ్మ, 15వ వార్డుకు చెందిన కల్లూరు పోలమ్మ, 16వ వార్డుకు చెందిన షేక్ రహీంసా, 23వ వార్డుకు చెందిన షేక్.రియాజ్‌లు ఇటీవల మృతి చెందడంతో ఒక్కో కుటుంబానికి రూ.10వేల వంతున మొత్తం రూ.50వేలు నగదు దాతృత్వాన్ని అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కెవి శేషారెడ్డి, రాంపల్లి ప్రసాద్ రెడ్డి తదితరులున్నారు.

భూ సమస్యలపై వినతులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తహశీల్దారు కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 51 అర్జీలు అందినట్లు తహశీల్దారు సుధీర్ తెలిపారు. ఈ సందర్భంగా అర్జీలు భూసమస్యల కోసమే అందాయని, నిర్ణీత వ్యవధిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్ నోషన్ ఖాతాల గురించి, నేషనల్ హైవే 67 నిర్మాణ సమయంలో రైతులవద్ద నుంచి సేకరించిన భూమికి నష్టపరిహారం ఇచ్చేందుకు సర్వే జరిపి ఉన్నారని, ఆ సర్వే నివేదిక, మ్యాప్‌ను రైతులకు అందజేయాలని వినతిపత్రం సమర్పించారు. రెవెన్యూ సదస్సులో అధికసంఖ్యలో రైతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కర్ రెడ్డి, కుప్పలు రమాదేవి, ఆత్మకూరు చెరువు సాగునీటి సంఘం చైర్మన్ మాదాల మస్తాన్ నాయుడు, కొప్పోలు చిన్నపరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

'ఏపి జిడబ్ల్యు ఎస్ఇడబ్ల్యుఇఐ' క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి : గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ (ఏపి జిడబ్ల్యు ఎస్ఇడబ్ల్యుఇఐ) (72/2022) కావలి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఎల్ఎ దగుమాటి క్రిష్ణారెడ్డి

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి

ఆవిష్కరించారు. అనంతరం కమిటీ సభ్యులను పరిచయం చేశారు. అనంతరం కావలి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రావణ్‌కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోసాల థామస్, జిల్లా ట్రెజరర్ జాన్, కో-ట్రెజరర్ ఉజ్వల్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి దొరై శ్రీనివాస్, జిల్లా నాయకులు మున్వర్‌కుమార్, కావలి డివిజన్ ఎస్ఇడబ్ల్యుఇఐ నాయకులు చాదువాల, వినోద్, రాజేష్, కుమార్, రాజ్, కిరణ్, శివ, సురేష్, ఇషాక్, సుధాకారు మహేశ్ నాయకులు సున్న, సుంధర, సుహాసిని, సుప్రియ, బ్రాహ్మణి, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-జలదంకి : జలదంకి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పాల్గొని అన్ని శాఖల అధికారుల సమస్యలను, వారు చేపట్టిన పనులను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాలను తెలుసుకొని, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చిన ప్రజా సమస్యలను సత్వరంగా చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి జి.వెంకట రమణయ్య, ఎంపిడిఒ బ్రహ్మయ్య, మండల ఉపాధ్యక్షులు పాలవల్లి మాలకొండ రెడ్డి, మండల కన్వీనర్ వడ్డె బాబు మధుసూదన్ రెడ్డి, చేవూరు జనార్ధన్ రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఖాదర్‌బీ'కి సన్మానం

ప్రజాశక్తి-కావలి : కావలి ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు ఎస్.జి.ఐ.షేక్. ఖాదర్ బీని మదనపల్లిలో శనివారం ఘనంగా సన్మానించారు. 19-10-2024 న తేదీన ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడిన "వాక్ ఫర్ ఫ్రీడమ్" స్వేచ్ఛ ఉద్యమంలో భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుండి పాల్గొన్న 52 స్వచ్ఛంద సేవాసంస్థల అధినేతలలో షేక్.ఖాదర్‌బీ ఒకరు. నిర్మూలనా నిర్వహించిన ఈ ఉద్యమంలో పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం బృందావనం కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించే ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆవిష్కరించారు. శనివారం బృందావనం కాలనీలోని దేవస్థానంలో వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పర్వదిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మండలంలోని మినగల్లు గ్రామ రోడ్డు గుంతల మయంగా మారడంతో తమ గ్రామస్తుల రాకపోకలకు అంతరాయం కలగకూడదని శివారం బోర్డు రాము గుంతలను జెసిబితో మరమ్మతులు చేయించారు. ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డిని ఆదర్శంగా తీసుకొని తన శక్తిమేర ఎల్లవేళలా గ్రామస్తులకు అందుబాటులో ఉండి తమ గ్రామానికి సేవ చేసుకుంటానని ఆయన వెల్లడించారు. ఇటీవల తమ గ్రామంలో కార్యక్రమాలు చేసేందుకు సరైన సదుపాయాలు లేకపోవడంతో అందుకు సంబంధించిన పనులు మండపాన్ని, మంచినీటి కొళాయిలు, అన్ని మౌలిక వసతులతో కూడిన పనులను ప్రారంభించినట్లు త్వరలోనే పూర్తి చేస్తానని ఆయన తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో ఏ సమస్య వచ్చినా తాను ఉన్నానని ఒక భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు.

రాజీవ్‌రంజన్‌ను కలిసిన నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు నియోజకవర్గ ఎంఆర్‌పిఎస్ ఇన్‌ఛార్జ్ గడ్డం ఆదినారాయణ ఆధ్వర్యంలో ఎస్‌సి వర్గీకరణపై ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రాను కలిశారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల్లో నుండి, మండల వారీగా ఆత్మకూరు నియోజకవర్గ ఎంఆర్‌పిఎస్ ఇన్‌ఛార్జ్ గడ్డం ఆదినారాయణ చేతుల మీదుగా, ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు తాటిపర్తి పెంచలయ్య మాదిగ, ఎఎస్‌పేట మండల అధ్యక్షులు తాటిపర్తి లక్ష్మయ్య మాదిగ, మర్రిపాడు మండల అధ్యక్షులు నల్లిపోగు ఆదినారాయణ మాదిగ, నల్లిపోగు అంకయ్య మాదిగ, వడ్డపల్లి రవణయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు
స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మండల టిడిపి అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మధ్యాహ్న భోజన పథకం అమల్లో ఉందని, వైసిపి ప్రభుత్వం దానిని రద్దు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంటర్ విద్యలో సంస్కరణలు ప్రారంభించిందని తెలిపారు. విద్యార్థుల సంఖ్యను పెంచడం లక్ష్యంగా విద్యార్థులకు ఉచితంగా పాటి పుస్తకాలు నోట్ పుస్తకాలు బ్యాగులు పంపిణీ చేసిందన్నారు. మధ్యాహ్నం భోజనం పథకం లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. మండలం చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేకపోవడంతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తుందని బాగా చదివి కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 ధనలక్ష్మి, ప్రిన్సిపల్ విజయలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూటమి ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం

ఉదయగిరిలో...

ప్రిన్సిపల్ మధు కిరణ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం సంతోషకరమన్నారు. పల్లెల నుంచి వచ్చే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ముందుగా ఉదయం రాగిజావను ప్రారంభించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు టిడిపి మండల కన్వీనర్ బయన్న బొజ్జ నరసింహులు, మైనార్టీ నాయకులు రియాజ్, ఓబుల్ రెడ్డి, రాజా, యువ నాయకులు శివకృష్ణ యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్‌లో తనిఖీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆత్మకూరు పట్టణంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో అడిషనల్ డిఎంహెచ్ఒ, డిటిసిఒ లెప్రసీ కంట్రోల్ అధికారి షేక్.ఖాదర్ వలీ ఆకస్మికంగా ఆత్మకూరు యుపిహెచ్‌లో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖాదర్‌వలీ మాట్లాడుతూ సమయపాలన పాటించాలని విధులను సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. తదుపరి ల్యాబ్‌ను తనిఖీ నిర్వహించి గర్భిణులకు, బాలింతలకు తప్పకుండా టెస్టులు నిర్వహించాలని తెలియజేశారు. మెడికల్ ఆఫీసర్ తరచుగా హోటల్స్‌ను, స్కూల్స్‌ను అంగన్‌వాడీ సెంటర్లను విధిగా తనిఖీలు నిర్వహించి గర్భిణులకు, బాలింతలకు చిన్నపిల్లలకు తగు సలహాలు ఇవ్వాలని సూచించారు. ప్రతి గురువారం రోజు బిసిజి వ్యాక్సిన్ వేయించాలని అలాగే ప్రతి బుధ, శనివారాలలో పిల్లలకు ఇమ్యునైజేషన్



తనిఖీలు నిర్వహిస్తున్న అడిషనల్ డిఎంహెచ్ఒ

కార్యక్రమం నిర్వహించాలని కాన్పులు గవర్నమెంట్ హాస్పిటల్‌లో చేయించాలని సూచించారు. అలాగే ప్రిన్సిపాలిటీ పరిధిలో ఎటువంటి వైద్య పరమైన వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ ఎస్.సుధాకర్, ఎంపిహెచ్ఎస్ (ఎఫ్) యు.పార్వతి, ఫార్మసిస్ట్ ప్రణతి ప్రియ, ఎల్‌టి శ్యాము, డిఇఒ షేక్ ఖాజా రంతుల్లా పాల్గొన్నారు.

నెల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి నియామకం

ప్రజాశక్తి -కావలి
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభం నుంచి చురుకైన పాత్ర పోషిస్తూ, ఇచ్చిన ప్రతి పదవిలోనూ తన పనితీరుతో పార్టీ నాయకత్వాన్ని మెప్పించిన కావలి పట్టణ సీనియర్ నాయకులు నెల్లూరు

వెంకటేశ్వర్లురెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఈ మేరకు శనివారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం జిల్లా నాయకత్వానికి సమాచారం ఇచ్చింది. కాగా విషయం తెలుసుకొన్న పార్టీ యంత్రాంగంలోని ముఖ్యులు వెంకటేశ్వర్లురెడ్డిని కలిసి అభినందించారు. పార్టీ ప్రారంభించిన 2010 నుండి కావలి పట్టణం వెంగళరావునగర్ 25వ వార్డులో నాయకుడిగా, ప్రస్థానం మొదలు కాగా, అక్కడి నుంచే ఆయన సతీమణి కౌన్సిలర్‌గా తిరుగులేని విజయం సాధించింది. ఆమె తన భర్తతో కలిసి అభివృద్ధి చేయడంలో తమ ప్రత్యేకతను చాటారు. పార్టీలో కావలి పట్టణ ప్రధాన కార్యదర్శిగా, కావలి పట్టణ ప్రచార కమిటీ అధ్యక్షులుగా, జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శిగా పదవులు నిర్వహించిన వెంకటేశ్వర్లురెడ్డి జిల్లా స్థాయిలో గుర్తింపు పొందారు. దాంతో ఏడాదిన్నర క్రితం జిల్లా ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించగా అప్పటి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో అదేవిధంగా సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో విశేషంగా గుర్తింపు లభించింది. అంతేకాకుండా కావలి పట్టణంలో తన వార్డులో వార్డు ఇన్‌ఛార్జ్‌గా సెంట్రల్ ల్యైటింగ్, పార్కులు, సైడ్ డ్రైయిన్లు, సిసిరోడ్డు, బస్‌షెల్టర్, గ్రంథాలయం పలు అభివృద్ధి పనులు నిర్వహించి అజాత శత్రువుగా గుర్తింపు పొందారు. విద్యార్థి నాయకుడి నుండి నాయకత్వ లక్షణాలు పునికిపుచ్చుకొని ప్రజాసేవలో తనవంతు కృషిచేస్తూ వచ్చారు. కావలి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వివాదరహితుడిగా ఉండి నాయకుల మన్ననలు పొందారు. ప్రతాప్‌రెడ్డి నమ్మకాన్ని నిలబెట్టుకొంటా... విషయం తెలుసుకొన్న నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తంచేశారు. తనపై ఎంతో నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శి పదవిని ఇచ్చిన మాజీ ఎంఎల్ఎ ప్రతాప్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన మార్గదర్శకంలో పార్టీ పటిష్టత కోసం శక్తివంచనలేకుండా కృషి చేస్తానని తెలియజేశారు.

మాజీ సిఎంకు 'కల్లూరి' అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి
నెల్లూరు జిల్లా వైసిపి సెక్రటరీ ఆక్టివిటీగా శకునాలపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డిని నియమించడంపై ఆయన మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి, నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డికి నియోజకవర్గం యువ నాయకులు మేకపాటి అభినవ్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు నెల్లూరు జిల్లా వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ

సెక్రటరీ ఆక్టివిటీగా ప్రకటించడం ఎంతో సంతోషదాయకమన్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పార్టీకి అంకిత భావంతో పార్టీ బలోపేతంకు కార్యకర్తలకు అండగా ఉండడానికి తమ వంతు కృషి చేస్తానన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు

ప్రజాశక్తి-బిట్రగుంట
విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలను చేరవచ్చని ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. స్వయంగా విద్యార్థులకు వడ్డించిన అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు. కాలేజీలకు విచ్చేసిన ఎంఎల్ఎకు విద్యార్థులు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. బిట్రగుంట జూనియర్ కాలేజీలో సరస్వతి దేవి విగ్రహం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎంఎల్ఎ పాల్గొన్నారు. కాలేజీల అకడమిక్ ప్రగతి నివేదికను ప్రిన్సిపాల్స్ వివరించారు. మత్తు

పదార్థాల వల్ల కలిగే హానిని విద్యార్థులు తెలియజేశారు. ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందించడంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిట్రగుంట జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు బోగోలు ఎంఇఒ జయమ్మ, టిడిపి మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'జలప్రభ' లబ్ధిదారులతో సమీక్ష

ప్రజాశక్తి-ఎఎస్‌పేట
అనుమసముద్రం గ్రామ పంచాయతీలోని 'ఇందిర జలప్రభ' లబ్ధిదారులతో పిడి పి.గంగా భవాని ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పలువురు రైతులు పట్టాదార్ పాస్ పుస్తకాలు, వన్‌బి తదితర సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు. రైతులు మామిడి మొక్కలు, డ్రిప్పు ఉచితంగా ఇప్పించాలని కోరారు. తదనంతరం పిడి మాట్లాడుతూ మొక్కలు కావాల్సిన రైతుల జాబితాను తయారు చేసుకుని ఇవ్వాలని ఆమె తెలియజేశారు. అదేవిధంగా పొలంలో ఫారం ఫాన్స్ ఏర్పాటు చేసుకోవాలని వ్యాఖ్యానించారు.

మాట్లాడుతున్న అధికారులు

ఆత్మకూరు ఎపిడి శంకర్ నారాయణ, డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వరరావు, విఆర్ఒ రాఘవులు, హార్టికల్చర్ ఆఫీసర్ లక్ష్మి, సర్పంచి కుడారి హాజరత్తమ్మ, ఎంపిడిఒ పి.ప్రసన్నకుమారి, ఎపిఒ సునీల్ కుమార్, వెలుగు ఎపిఎం సతీష్, ఇసి రవి, టిఎ సతీష్, చంద్ర, సిహెచ్ రాగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు, టిడిపి నాయకులు, తదితరులున్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్
ప్రయివేట్ కాలేజీల కంటే ప్రభుత్వ కాలేజీలో చదువుకునే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన డొక్కా సీతమ్మమధ్యాహ్న భోజన పథకం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.వాణిశ్రీ అధ్యక్షతన నిర్వహించారు. ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రయివేట్ కళాశాలకు ధీటుగా ఏమాత్రం తగ్గకుండా ప్రభుత్వం అందించిన సహకారంతో అన్ని వసతులతో పాటు ఇవాళ పేద విద్యార్థులు మంచి చదువును అభ్యసిస్తున్నారన్నారు. ప్రభుత్వ కళాశాలలు అభివృద్ధి చేయడం కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు రాష్ట్రం మొత్తం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ఇవాళ

భోజనం వడ్డిస్తున్న నాయకులు

ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యను అభ్యసించాలని తద్వారా మంచి ఫలితాలు వస్తాయని విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రిన్సిపల్ వాణిశ్రీ మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, ఐవి రమణారెడ్డి, గొట్టి గుండాల బుజ్జిరెడ్డి, పులిమి శైలజారెడ్డి, చంద్రా వెంకటసుబ్బా నాయుడు, కౌన్సిలర్లు కొప్పోలు రమాదేవి, శివ కోటారెడ్డి, గంధళ్ల వేణు, కళాశాల, ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో అధ్యాపక బృందం, టిడిపి నాయకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి
మండలంలోని బిజ్జంపల్లి గ్రామంలో సిపిఎం శాఖ సభ్యులు నాయబ్ రసూల్ ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో నెల్లూరులో జరిగే 27 రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆటో కార్మికులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రతిఒక్కరూ హాజరుకావాలని కోరారు. అనంతరం విరాళాలు సేకరణ చేపట్టారు.

కెజిబివి పాఠశాలలో సందర్శన

ప్రజాశక్తి-మర్రిపాడు
జిల్లా సమగ్ర శిక్ష, అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలు, సమస్యలపై ఆరా తీశారు. అనంతరం మండల విద్యాశాఖ కార్యాలయాన్ని సందర్శించి నాడు-నేడు పనుల పురోగతిని సమీక్షించారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 ధనలక్ష్మి, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

బ్రెయిలీ డే దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఉదయగిరి
స్థానిక దళితవాడ ఎంపిపి పాఠశాలలోని భవితా సెంటర్‌లో శనివారం లూయీ బ్రెయిలీ డే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు షేక్ షబ్బీర్ మాట్లాడుతూ చదువుకోడం కోసం లిపిని కనుక్కొని అందులో కూడా చదువుకోవడానికి వీలు పడిందని తెలిపారు. ఎంతోమంది ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారని చేసిన సేవలను త్యాగాలను వివరించి వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, నరసింహ, ఐఆర్‌పిలు శివ, నందిని, సుభాష్ చంద్రబోస్, ఆయా స్వర్ణ, అంగన్‌వాడీ టీచర్ సంజీవరాణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-మర్రిపాడు
స్థానిక జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవాజ్ జిల్లా కమిటీ ఆదేశాల మేరకు మండల ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మలత ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఆవాజ్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రషీద్ చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని తెలియజేశారు. పటాన్ రసూల్ సయ్యద్ కాలేశా సయ్యద్ నాయబ్, షేక్ కాలేషా, ఆవాజ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'కస్తూర్బా'లో పేరెంట్స్ మీటింగ్

ప్రజాశక్తి-ఎఎస్‌పేట
అనుమసముద్రంపేట గ్రామపంచాయతీ పరిధిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో జరిగే పంచతంత్ర షెడ్యూల్‌ను 10వ, 11వ, 12వ తరగతులను బోధించే విధానాన్ని అబ్జర్వ్ చేశారు. కిచెన్ స్టోర్ రూములను పరిశీలించారు. ఈ సందర్భంగా పేరెంట్స్ మాట్లాడుతూ పాఠశాల భోజన వసతులు, విద్య, పిల్లలపై శ్రద్ధ తీసుకుంటున్న స్టాఫ్‌ను, ప్రిన్సిపాల్ లక్ష్మమ్మ పిల్లలపై తీసుకున్న శ్రద్ధను పత్రికాముఖంగా హర్షాతిరేకాలు తెలియజేశారు. కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, టీచర్లు, బోధనేతర సిబ్బంది, స్టాఫ్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

ప్రజాశక్తి-బిట్రగుంట
బోగోలు మండలంలోని పలు ప్రాంతాల్లో శనివారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి సిఐ ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రాబోవు సంక్రాంతి సందర్భంగా నాటుసారా తయారీ కాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా బోగోలు మండలంలోని గంగతిప్ప, చెంచులక్ష్మి పురం, సోమేశ్వరపురం, నాగులవరం తదితర గ్రామాల్లో దాడులు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-కావలి
పట్టణంలోని బాలకృష్ణారెడ్డి నగర్‌లో జరిగిన విషాద ఘటనలో మృతి చెందిన బాలుడు పోనమల్లి చక్రధర్ (11) కుటుంబ సభ్యులను కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శనివారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అండగా ఉంటానని ఎంఎల్ఎహామీనిచ్చారు.

పన్ను వసూళ్లు చేపట్టాలి

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయతీలు పారిశుధ్య విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావు, మండలంలోని అన్ని పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు ఉన్నారు.

సాగుభూమికి పట్టా ఇవ్వాలని వేడుకోలు..

ప్రజాశక్తి-వరికుంటపాడు
పదేళ్లుగా సాగు చేస్తుంటున్న తనకు ప్రభుత్వం పట్టా మంజూరు చేయాలని గ్రామానికి చెందిన ఓ మహిళ రెవెన్యూ అధికారులను వేడుకొంది. మండలంలోని వేంపాడులో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ

సందర్భంగా గ్రామానికి చెందిన బర్రె రేణుక గత సుమారు పదేళ్లుగా సర్వే నెంబర్ 241లో రెండున్నర ఎకరా సిజెఎఫ్ఎస్ భూమిని సాగు చేసుకుంటుంది. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఆ భూమికి పట్టా ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్న తరుణంలో ప్రభుత్వం మారి వైసిపి ప్రభుత్వం రావడంతో ఆ పట్టాలను నిలుపుదల చేసిన విషయం విధితమే అయితే అప్పటినుంచి ఆ మహిళ సాగు చేసుకుంటూనే గత ప్రభుత్వంలో కూడా అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న ఫలితం శూన్యం. ప్రస్తుతం ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం అయినా ఎటువంటి ఆధారం లేకుండా ఆ భూమిని నమ్ముకుని సాగు చేసుకుంటున్నా తనకు పట్టా ఇవ్వాలని ఆ రెవెన్యూ సదస్సులో వేడుకొంది. కార్యక్రమంలో ఆర్ఐ యశ్వంత్, విఆర్ఒ ఆంథోని, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఎస్‌సిసెల్ అధ్యక్షులు తాతపూడి లాభాన్, బిసిసెల్ అధ్యక్షులు కొండలరావు యాదవ్, టిడిపి నాయకులు కాకర్ల మహేష్, దేవినేని ప్రసాద్, నూతలపాటి వెంకటనారాయణ, బాల వెంకయ్య, డేవిడ్, మీసాల బసవయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు వితరణ

ప్రజాశక్తి-కావలి
సంయుక్త సేవాసంస్థ సభ్యులైన వాకాటి మహేంద్ర - శ్రీదేవి దంపతులు, చిన్నారి స్వర్ణ ధన్య శ్రీ, విశాలాక్షి, నల్లపురెడ్డి సాయి సౌమ్య రెడ్డి, కె.శ్రీనివాసరావు - లలిత దంపతులు, శాంతి వర్ధన్‌ల సహకారంతో శనివారం శివరామసుబ్బయ్య గిరిజన కాలనీలో నివాసం ఉంటున్న నిరుపేద దివ్యాంగులకు నిత్యావసర వస్తువులు వితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నిరు పేదలైన నలుగురు దివ్యాంగులకు నిత్యావసర వస్తువులు, బియ్యం అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు.

సిపిఎం రాష్ట్ర మహాసభలకు సిద్ధమవుతున్న శ్రేణులు

ప్రజాశక్తి-నెల్లూరు
నగరంలో ఫిబ్రవరి మాసంలో మూడు రోజుల పాటు నిర్వహించి తలపెట్టిన సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు దిగ్విజయంగా పూర్తి చేసేందుకు ఆ పార్టీ శ్రేణులు సన్నాహక కార్యక్రమాలు నిర్వహించడంలో తలమునకలైపోయాయి. పోటాపోటీగా ఈ మహాసభలు విజయవంతంగా పూర్తి చేయాలని, అందుకు పార్టీ అనుబంధ సంఘాలు, ప్రజాసంఘాలు వడివడిగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. మహాసభలకు సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నగరంలో ఎక్కడా రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు పోలీసులు గట్టి బంధోబస్తు నిర్వహించి సఫలమయ్యారు. నగరంలో పోలీసు కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ఎస్‌పి జి.కృష్ణకాంత్ కీలక భూమికను పోషిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కానిస్టేబుల్స్‌కు నిర్వహిస్తున్న ప్రతి పరీక్షల్లో అవినీతి అక్రమాలకు తావు ఇవ్వకుండా నిఘానేత్రాలు ఏర్పాటు చేయడంతోపాటు ప్రతినిమిషం ఎస్‌పి స్వయంగా పరీక్షిస్తున్నారు. ప్రతి నిత్యం ఈ పరీక్షలకు 200లకుపైగా అభ్యర్థులు హాజరై తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. నగరంలో ఇబ్బిడి ముబ్బిడిగా ప్రభుత్వ నియమనిబంధనలకు విరుద్ధంగా నూతన భవన నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. కార్పొరేషన్ అధికారులు నోటీసులు అందజేసినా లెక్కచేయకుండా నిర్మాణాలు చేస్తుండటాన్ని కమిషనర్ గుర్తించి ఆయా భవన నిర్మాణాలను పోలీసు సహాయంతో కూల్చివేయడంపై ప్రజలు సర్వత్రా హర్షంవ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా నగర, రూరల్ నియోజకవర్గాల్లో ప్రభుత్వ నియమనిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలను కూల్చివేసి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టరు బాబా సాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. తక్షణం ఆయనను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

వీ క్ష ణం

అన్నవరంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-జలదంకి
ఉదయగిరి నియోజకవర్గం ఎంఎల్ఎ కాకర్ల సురేష్ చొరవతో ఎట్టకేలకు అన్నవరంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించేందుకు జిల్లా అధికారులు రంగం సిద్ధం చేశారు.

ఈ గ్రామంలో గత నెల నుండి ప్రజల జ్వరాల బారిన పడి తీవ్రమైన ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. జరలతోపాటు కాళ్ల చేతులు పట్టుకు పోవడం నొప్పులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ క్రమంలో గ్రామంలో జ్వరాల బారిన పడిన పలువురు ఐదు మందికిపైగా మృతి చెందినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. రోగ్రస్తులైన వారు నడవలేని స్థితిలో నీ సహాయం స్థితిలో ఉంటున్నారు. స్థానికంగా ఉన్న ఆశావర్కర్లు, ఆర్ఎంపి వైద్యులు చేసిన వైద్యం ఫలించకపోయింది. దాంతో ఈ విషయం స్థానిక నాయకులు ఎంఎల్ఎ దృష్టికి తీసుకుపోగా స్పందించిన ఆయన జిల్లా ఉన్నత అధికారులతో సమీక్షించారు. అందుకు స్పందించిన జిల్లా వైద్యాధికారిణి యుద్ధ ప్రాతిపదికన గ్రామంలో వైద్య సేవ నిర్వహించేలా చర్యలు చేపట్టా లని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఆశావర్కర్లు గట్టుపల్లి పిఎస్‌సి వైద్యాధికారులు గ్రామంలో పర్య వేక్షణ నిర్వహించారు. రోగ్రస్తుల అధికంగా ఉన్నందున గ్రామంలో వారం రోజులపాటు వైద్యసేవలు నిర్వహిం చేందుకు స్థానిక అధికారులతో పాటు ఉన్నతాధికారులు కూడా నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులకు ఎరుక పరిచేందుకు గ్రామంలో దండోరా కూడా వేయించారు. గట్టుపల్లి పిహెచ్‌సి వైద్యులు, ఆశావర్కర్లు, గ్రామాలు కావాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

చమురు శుద్ధి కర్మాగారానికి త్వరలో శంకుస్థాపన

ప్రజాశక్తి-కందుకూరు : ప్రతిపాదిత భారత్ పెట్రోలియం కార్పొరేషన్ చమురు శుద్ధి కర్మాగారానికి త్వరలో శంకుస్థాపన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. కందుకూరు నియోజకవర్గంలోని రామాయపట్నం ఓడరేవు పరిసరాలలో రూ.96వేల కోట్లకుపైగా పెట్టుబడితో చమురు శుద్ధి కర్మాగారంతో పాటు పెట్రో రసాయనాల కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయడానికి భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టుతో పాటు రాష్ట్రంలో మరికొన్ని బడా ప్రాజెక్టుల శంకుస్థాపనలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు. కొత్త రైల్వే జోన్‌తోపాటు మరికొన్ని బడా ప్రాజెక్టుల ఏర్పాటుకు నవంబర్ 29వ తేదీనే ప్రధాని ఎపికి రావాల్సింది. అయితే అప్పట్లో ప్రకృతి వైపరీత్యాల వల్ల వచ్చిన తుపాను కారణంగా ప్రధాని పర్యటన వాయిదా పడింది. దాంతో ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు తోపాటు ఆరు ప్రాజెక్టుల శంకుస్థాపనకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఆహ్వానించింది. విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ ప్రాంగణం నుంచి ఆన్లైన్ ద్వారా ప్రధానమంత్రి ద్వారా శంకుస్థాపనలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుందని తెలిసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన 20/2014 చట్టంలో హామీ ఇచ్చిన పదేళ్ల తర్వాత మన రాష్ట్రానికి చమురు శుద్ధి కర్మాగారం రానున్నది. అప్పట్లో ఆయిల్ ఇండియా కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ద్వారా చమురుశుద్ధ కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఆ రెండు కార్పొరేషన్లు పక్కకు పోగా ఇప్పుడు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ చమ్మది శుద్ధి కర్మాగార నిర్మాణానికి ముందుకు వచ్చింది.